ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 23.09.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు న్యూఢిల్లీలో 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల ను ప్రదానం చేశారు.

2. సమ్మక్క, సారలమ్మ ఆలయ అభివృద్ధికి నిధుల కొరత లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

3. గతంలో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నీటిలో 70 శాతం తెలంగాణకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేసింది.

4. గురువారం నాటికి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుందని, దీని ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది.

**AWARDS:**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు న్యూఢిల్లీలో 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల ను ప్రదానం చేశారు. చలనచిత్ర నిర్మాణం, కథ, నటనలో రాణించినందుకు వివిధ విభాగాలలో అవార్డులు ప్రదానం చే శారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు మోహన్‌లాల్ ను సినిమా రంగంలో అత్యున్నత పురస్కారమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో సత్కరించారు. అస్సామీ భాషపై ప్రత్యేక దృష్టి సారించి న ఉత్పల్ దత్తా ఉత్తమ చలనచిత్ర విమర్శకుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు. రిమ్‌డోగిట్టం గా ఉత్తమ గారో చిత్రంగా జాతీయ చలనచిత్ర అవార్డు గెలుచుకుంది. మహిళా దర్శకురాలు శిల్పికా బోర్డోలోయ్ - మావు .. ది స్పిరిట్ డ్రీమ్స్ ఆఫ్

చెరా చిత్రానికి గాను ఉత్తమ తొలి చిత్ర దర్శకురాలిగా అవార్డు అందుకున్నారు. ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి, ఉత్తమ యాక్షన్, దర్శకత్వం, స్టంట్ కొరియోగ్రఫీగా హనుమాన్ చిత్రం, ఉత్తమ సాహిత్యానికి బలగం చిత్రం జాతీయ అవార్డులను అందుకున్నాయి.

**NSD/DESK**

**CM-MEDARAM:**
సమ్మక్క, సారలమ్మ గద్దెల అభివృద్ధికి, ఆ ప్రాంత పునర్ నిర్మాణానికి నిధుల కొరత లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈరోజు మేడారంలో జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి... ఆదివాసి సంఘాలు, పూజారులు, సాంప్రదాయ కుటుంబాలను ఆలయ అభివృద్ధిలో భాగస్వాములను చేస్తామని చెప్పారు. సమ్మక్క, సారలమ్మ ఆలయ అభివృద్ధిలో రాతి నిర్మాణాలు చేపడతామని, తద్వారా ఆ నిర్మాణాలు శాశ్వతంగా నిలిచిపోతాయని అన్నారు. మహా జాతర నాటికి పనులు పూర్తవుతాయని ముఖ్యమంత్రి చెప్పారు. ఇందుకు స్థానిక ప్రజలు సహకారం అందించాలని ఆయన కోరారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన ఉత్సవంగా మేడారం జాతరను గుర్తించి నిధులు అందించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

**బైట్ ... రేవంత్ రెడ్డి**

అంతకుముందు ముఖ్యమంత్రి... సమ్మక్క, సారలమ్మ గద్దెల పునర్నిర్మాణం, అభివృద్ధి కోసం డిజైన్లు విడుదల చేశారు. గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేశారు.
**MSL**

**PM SWACCHAPA:**
స్వచ్ఛతా హీ సేవా ప్రచారంలో చురుగ్గా పాల్గొనాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇదొక సమిష్టి బాధ్యత అని, జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించే స్ఫూర్తిదాయకమైన చర్య అని మోదీ ఒక సామాజిక మాధ్యమ పోస్టులో అభివర్ణించారు. ఈనెల 25 గురువారం ఉదయం 8 గంటలకు స్వచ్ఛతా ఉత్సవంలో పాల్గొని, శ్రమదానం చేయాలని ఆయన ప్రజలను కోరారు. ఆరోజు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి కూడా.

**NSD**

**AGRICULTURE:**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయంతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా వ్యవసాయ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుంది. ఈ నేపధ్యంలో హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కరీంనగర్, వనపర్తి లోని మహాత్మా జ్యోతిరావ్ పూలే వ్యవసాయ డిగ్రీ కళాశాల విద్యార్థులకు విశ్వ విద్యాలయ బోధనా సిబ్బంది – తరగతులు నిర్వహిస్తారు. ప్రయోగశాలలకు ప్రవేశం, క్షేత్ర సందర్శనలు కల్పిస్తారు.
**MSL**

**BRS:**

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో, రేషన్ డీలర్లకు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కమిషన్లు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ విమర్శించింది. పార్టీ సీనియర్ నాయకులు టి. హరీష్ రావు కేంద్ర కమీషన్ వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 5 వేల రూపాయల గౌరవ వేతనం అనే ఎన్నికల మ్యానిఫెస్టో హామీని ఎటువంటి ఆలస్యం లేకుండా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకుడు కె. మల్లేష్... పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఎన్నికలు నిర్వహించడంలో లేదా గ్రామీణాభివృద్ధి పనులు కొనసాగించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఇందుకు గాను ఆమె రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎంపిటిసిలు, జడ్పీటిసిల పదవి కాలం ఒక సంవత్సరం క్రితం ముగిసిందని కానీ రేవంత్ రెడ్డి – ఓటమి భయంతో రిజర్వేషన్ల పేరుతో ఎన్నికలు తప్పించుకుంటున్నారని ఆయన అన్నారు.

**MSL**

**KALESWARAM VIVEK:**

కాళేశ్వరం ప్రాజెక్టుపై లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అయిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. ఈరోజు సిద్దిపేటలోని ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల రూపాయల రుణం తీసుకుందని , కానీ ఆ డబ్బు ఎక్కడ ఖర్చు చేసిందో ఎవరికీ తెలియదని ఆరోపించారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని తమ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. డిసెంబర్ తర్వాత మరో 3 వేల 5 వందల ఇళ్ళు కేటాయిస్తామని వివేక్ హామీ ఇచ్చారు.

**PTC, SDPT**

**GHMC:**

హైదరాబాద్ లోని KBR పార్క్ చుట్టు గ్రౌండింగ్ పనులను వేగవంతం చేయాలని GHMC కమిషనర్ ఆర్వీ కర్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పార్క్ సమీప ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి రానున్న రోజుల్లో KBR పార్క్ చుట్టు 4.6 కిలో మీటర్ల పొడవైన ఫ్లై ఓవర్లు, 2.8 కిలో మీటర్ల పొడవైన అండర్ పాస్ లు నిర్మిస్తామని ఆయన చెప్పారు. గ్రౌండింగ్ పనులలో నాణ్యత పాటించాలని ఆయన సూచించారు.

**MSL**

**IRRIGATION:**

గతంలో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నీటిలో 70 శాతం తెలంగాణకు ఇవ్వాలని రాష్ట్ర నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. కృష్ణ జల వివాదాల ట్రిబ్యునల్ -II విచారణ తిరిగి ప్రారంభించిన తర్వాత ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి... రాష్ట్రం కృష్ణా నది జలాల్లో సమాన వాటా కోసం పోరాడుతోందని , ట్రిబ్యునల్ ముందు వాదన వినిపించిందని అన్నారు. సెక్షన్ 3 రిఫరెన్స్ కింద ట్రిబ్యునల్ చర్యలు జరుగుతున్నాయని , అన్ని వాదనలు ఇప్పటికే పూర్తయ్యాయని కూడా ఆయన చెప్పారు. సీనియర్ న్యాయవాది వైద్యనాథ్ ద్వారా రాష్ట్రం గత కొన్ని నెలలుగా తన తుది వాదనలను సమర్పిస్తోంది.

**MSL**

**NAGARJUNA SAGAR:**

కృష్ణా నదిపై ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నుండి 26 క్రస్ట్ గేట్లు తెరిచి వరద నీటిని విడుదల చేశారు. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టు లోకి భారీగా వరద నీరు చేరుతోంది . దీంతో, దాదాపు 3 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు . 45 వేల క్యూసెక్కులను విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగిస్తున్నారు.

**PTC, NLG**

**WEATHER:**

గురువారం నాటికి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఇది శనివారం నాటికి దక్షిణ ఒడిస్సా- ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ మధ్య వాయుగుండంగా మారుతుందని ఆ శాఖ పేర్కొంది. దీని ప్రభావంతో ఈరోజు, రేపు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలోని కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ తెలిపింది.

**PN**



**WEATHER:** MET Officials today warned that a low pressure area will be formed in the Bay of Bengal by Thursday. The informed that it will get intensified into a depression before land fall between South Odisha and North Coastal Andhra Pradesh by Saturday. Under its influence heavy rains are likely to occur in some districts in Telangana today and tomorrow. They further said moderate rains coupled with thunderstorm and lighting likely to occur at a few places in the state. PN 6

**GHMC:** Greater Hyderabad Municipal Corporation Commissioner V R Karnan has directed the concerned officials to speed up grounding of works around the KBR Park in Hyderabad. He inspected the wprks and reviewed with the senior officials. He said 4.6 km long flyovers and 2.8 kms long underpasses will eb constructed around KBR park in the coming days to decongest the traffic in the nearby areas. He also stressed on the maintenance of quality while grounding works. MSL 6

**CM-MEDARAM:** Chief Minister A Revanth Reddy today assured that there is no dearth of funds for development of Sammakka – Saralamma gaddelu and reconstruction of the area. Speaking at a public meeting at Medaram he said, the adivasi associations, priest and traditional families will be made part of the development of temple. Stating that rock structures will be used for Sammakka – Saralamma temple development as they remain in history forever. The Chief Minister said the works will be completed by Mahajathara. He sort the cooperation from the locals people. He further demanded the Central government to recognize and provide funds to the Medaram Jathara as it is the biggest tribal fair in Asia. (Sound byte – CM) The earlier he released designs for reconstruction and development of Sammakka – Saralamma gaddelu. He also offered special prayers at gaddelu. MSL 11

**AGRICULTURE:** The State government is contemplating to impart technical skills to agriculture degree college students by arriving to a MoU with the Prof. Jaishankar Telangana State Agriculture University. Hyderabad in-charge Minister Ponnam Prabhakar held a review meeting in this context. Mahatma Jyothi Rao Phule Agriculture Degree college students in Karimnagar and Wanaparty will get classes from University teaching staff, access to laboratories and field visits. MSL6



**HOUSING:** In Jogulamaba Gadwal special drive has been taken up to enroll the details of beneficiaries in Indiramma Awas Yojana app till 30th of this month. District officials informed that 38% enrollment has been completed so far. The details of nearly 45 thousand families need to be entered. PTC/JGL 4

**AYURVEDA DAY:**Several programmes have been held across the State to mark the National Ayurveda day today. Experts and academia highlighted the uses of ayurveda medicine in treating various aliments. Several medical camps have been held to mark the occasion. Mahabubabad district ayush in-charge Dr. Kiran Kumar said the day brought Indian traditional medicine close to the rest of the world. DESK/PTC/MBBD 5

**SWASTH NARI SHASHKTH PARIVAR:** As part of Swasth Nari Shashkth Parivar Abhiyan, vikarabad district officials have made special arrangements in all primary health centers, Urban and community health centers, Mata Shishu district health centers. All diagnostic and treatment facilities are made available for women and children. District medical Officer Lalitha devi informed that over 6 thousand people have registered under this initiative. (**Sound Byte – Lalitha Devi )**

Women who availed the services are here sharing their experiences **(Sound bytes Ashwini and Amitha Begum)** PTC/VKB 8

**PM-SWACCHATA:** Prime Minister Narendra Modi has called upon people across the country to actively participate in the Swachhata Hi Seva campaign. In a social media post, Modi described it as an inspiring initiative that reflects the spirit of collective responsibility and national pride. He urged people to join the swacchata utsav and do shramdaan on 25th September Thursday at 8 AM. The day also marks the birth anniversary of Pandit Deendayal Upadhyay. NSD 6

**SEVA PARV- PM KAUSHAL VIKAS:** Guided by the mantra of Seva and Sushasan, that is, Public Service and Good Governance, the Government, under Prime Minister Narendra Modi, has been working tirelessly to bring transformation and progress. Eleven years ago, when Prime Minister Narendra Modi took charge of the country, he envisioned - the empowerment of millions of youth in the country. To achieve this mission, the Pradhan Mantri Kaushal Vikas Yojana was launched on 15th July, 2015. The scheme has now completed a decade-long journey. Speaking about his vision, the Prime Minister said: **(Byte - Narendra Modi**)

Under this scheme, around one crore 63 lakh youths have been trained till July this year, of which 45 percent are women. The fourth phase of the scheme has already begun, which will continue till next year. (**FOR URDU**) NSD 11



**BRS:** BRS today criticised the Congress government for allegedly failing in conducting local body elections and in clearing long pending commissions to ration dealers. Party senior leader T Harish Rao demanded immediate release of the Central commission and clearance of the six-month-pending dues by the State government. He asked the state government to implement its manifesto promise of a 5000 rupees honorarium without delay. Speaking to reporters in Hyderabad, another party senior leader K Mallesh alleged that Panchayat Raj Minister Seethakka had failed in holding elections or continuing rural development works, and demanded her resignation. He said the tenure of MPTCs and ZPTCs ended

more than a year ago, but Revanth Reddy is avoiding elections in the name of reservations, fearing defeat. ----MSL 11

**ADI KARMAYOGI:** Adi Karmayogi Abhiyan project has been inaugurated Singavaram in Bhadradri Kothagudem district today. ITDA project officer B RAhul and Union Tribal Welfare Ministry observer Pradeep Kumar Singh formally inaugurated the programme. They went around in the village to known the problems of tribals and held a rachaband programme to provide basic amenities needed by them. Project officer said………. The amenities will be provided to the village as decided by the villagers. (Sound Byte – Rahul) PTC/BKGM 7

**KALESHWARAM VIVEK**: State Labour Minister Vivek Venkatswamy today alleged that one lakh crore rupees of public money has been wasted out on Kaleshwaram project. He inspected Indiramma houses in Siddipet and had a community lunch with the beneficiaries. Speaking on the occasion he said, the beneficiaries of Indiramma houses are very happy. He also alleged that the BRS government had taken loan of eight lakh crores rupees but no one knows where the money was spent. He also made it clear that the government is working keeping in view the public needs. He also assured that 3 thousand five hundred more houses will be allotted after December. PTC/SDPT 9



**AWARDS:** The 71st National Film Awards ceremony for the year 2023 is underway in New Delhi in which President Droupadi Murmi is presenting the awards in various categories. The awards were given in various categories to celebrate excellence in filmmaking, storytelling, and acting. On the occasion, legendary actor, director, and producer, Mohanlal has been honoured with Dadasaheb Phalke Award, the highest recognition in the field of Cinema. Utpal Datta received the National Film Award for Best Film Critic for his significant and wide ranging critical writings on cinema with a particular focus on the Assamese language. Rimdogittanga received the National Film Award for the Best Garo Film. Director Shilpika Bordoloi receives the National Film Award for 'Best Debut Film of a Director' for the film Mau: The Spirit Dreams of Cheraw. Bhagwat Kesari has received Best Telugu Film while Hanuman received Best Action,

Direction Stunt choreography, Balagam received award for Best Lyrics.

**NSD/DESK**

**NAGARJUNASAGAR:** 26 crust gates have been opened and flood water released from Nagarjuna Sagar project on river Krishna. The project is receiving heavy flood water due to rains in upper riparian regions to tune off 3 and half lakh cusecs. About 3 lakh cusecs of water is being released to the downstream while 45 thousand cusecs are being used for power production. PTC/NLG 5

**IRRIGATION:** Telangana State Irrigation Minister Uttam Kumar Reddy sought for 70 percent of the water earlier allocated to the erstwhile Andhra Pradesh to Telangana. Speaking to the media in Delhi after hearing resumed by the Krishna Water Disputes Tribual II, he said the State was fighting for an equitable share of Krishna river water before the tribunal and placed claim. He also said that the tribunal proceedings are being held under Section 3 reference all pleadings have been already completed. The state has been presenting its final arguments over the past several months through senior advocate Vaidyanath. MSL 8

-
-
-
-
-

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 23RD SEP, 2025**
**MSL:HR (Released at 17:35) PAGE NO: 05**

**HEADLINES**

1. President Draupadi Murmu presented the Prestigious National Film awards in Delhi today.
2. Chief Minister Revanth Reddy assured that there is no dearth of funds for development of Samakka – Saralamma temple.
3. Telangana claimed 70 % of Krishna water of the allocated to the erstwhile Andhra Pradesh.
4. Low pressure is under formation in the Bay of Bengal, wide spread rains likely to occur in Telangana.

**ORDER**

AWARDS- CM MEDARAM – PM SWACHHATA- AGRICULTURE – BRS – KALESHWARAM - GHMC – SEVA PARV(URDU) -

**BREAK**

IRRIGATION – NAGARJUNA SAGAR –AYURVEDA DAY - SNSP – ADI KARMAYOGI - - WEATHER – HOUSING- OTHER ITEMS IF ANY….